నమస్తే తెలంగాణ

సంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 30.3°
కనిష్ఠం 17.2°

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 16

97 కేసులు నమోదు

- డిసెంబర్ 31న డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నమోదైన కేసుల సంఖ్య
- సంగారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో 50 కేసులు
- పటాన్‌చెరు సబ్ డివిజన్‌లో 47 కేసులు నమోదు
- ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి

3


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారి

సెంటర్ స్ప్రెడ్‌లో..

2017 సంవత్సరానికి జిల్లా ప్రజలు వీడ్కోలు పలికారు. ఇదే సమయంలో కొంగొత్త వెలుగులతో వచ్చిన 2018కి ఘన స్వాగతం పలికారు. జిల్లావ్యాప్తంగా 'కొత్త' వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే యువత రోడ్లపై వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సోమవారం దైవ దర్శనాల కోసం భక్తులు ఆలయాలు, చర్చిల వద్ద క్యూ కట్టారు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు ఏ గుడివద్ద చూసినా పెద్దసంఖ్యలో పార్క్ చేసిన వాహనాలు, క్యూ కట్టిన భక్తులే కనిపించారు. కేకులు, మిఠాయిలు, మద్యం దుకాణాల వద్ద కూడా క్యూలే కనిపించాయి. రెండు రోజులు ఫుల్‌గిరాకీ అయిందని నిర్వాహకులు చెప్పారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో నిత్యం జనంతో కిటకిటలాడే పటాన్ చెరు, రామచంద్రాపురం, సంగారెడ్డి పట్టణాల్లో రోడ్లు బోసి పోయి కనిపించాయి. మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. 2018 స్వాగతం పలుకుతూ వేసిన రంగవల్లులు ఆకట్టుకు న్నాయి. కాగా, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, భూపాల్‌రెడ్డి, బాబూమోహన్, కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్, పలువురు ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

- సంగారెడ్డి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి


సంగారెడ్డి చౌరస్తా: బాలసదన్‌లో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

కొంగొత్త ఆశలతో...

కొత్త ఏడాదికి స్వాగతం

- కిటకిటలాడిన ఆలయాలు
- పూజల కోసం భారీగా క్యూలు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- కేకులు, మిఠాయిలకు ఫుల్ గిరాకీ
- సెలవుతో బోసిపోయిన రహదారులు
- కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్న ప్రజలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


సదాశివపేట : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు కేక్ తినిపిస్తున్న పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న


గణేశ్‌గడ్డ గణేశ్ ఆలయం వద్ద భక్తుల సందడి



అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురాలు

- డీజేల ఏర్పాటు
- కేక్‌లు కట్‌చేసి

నృత్యాలు చేసిన చిన్నారులు

అందోల్ నమస్తే తెలంగాణ : నూతన సంవత్సర వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. చిన్నా, పెద్దా అనే తారతమ్యం లేకుండా న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా డీజేలను ఏర్పాటు చేసుకుని యువత, చిన్నారులు నృత్యాలు చేశారు. సోమవారం కొత్త సంవత్సరంలో మొదటి రోజు కావడంతో ప్రముఖ దేవాలయాలకు వెళ్లి దేవుళ్లను దర్శించుకుని, ఈ సంవత్సరం అంతా కలిసి రావాలని, బాగుండాలని మొక్కుకున్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ప్రముఖులు

నూతన సంవత్సరం సందర్భంగా అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్, మాజీ ఎంపీ మాణిక్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్‌లు వేర్వురుగా నూతన సంవత్సర శుభాకాంక్షలను నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని మండలాల్లో ప్రజాప్రతినిధులు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎస్.కవిత సురేందర్‌గౌడ్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి మర్వెల్లి భిక్షపతిలు కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సంవత్సరం అందరికీ కలిసి రావాలని వారు ఆకాంక్షించారు. పట్టణంలో అక్కడక్కడా, మండల కేంద్రాల్లో శుభాకాంక్షలు తెలియజేసే విధంగా ప్రత్యేకంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఎమ్మెల్యే బాబూమోహన్ తెలిపారు.

ఎమ్మెల్యేకు నూతన శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ నాయకులు

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బాబూమోహన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు కలిశారు. సోమవారం ఎమ్మెల్యేను కలిసేందుకు హైదరాబాద్‌లోని నెక్టార్ గార్డెన్‌లోని ఆయన నివాసానికి ప్రత్యేక వాహనాల్లో తరలివవెళ్లారు. నియోజకవర్గంలోని అందోలు, పుల్కల్, రాయికొడ్, మునినపల్లి, వట్‌పల్లి మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేను కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను ఎమ్మెల్యే చేత కట్ చేయించి, ఒకరినొకరు తినిపించుకున్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ సిద్ధన్నపాటిల్, పట్టణ యువత అధ్యక్షుడు రవీంద్రగౌడ్, అనీల్‌రాజ్, నియోజకవర్గంలోని మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కలిశారు.

హత్నూరలో..

హత్నూర: నూతన సంవత్సర వేడుకలు హత్నూర మండలంలో ఘనంగా కొనసాగాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు యువత ఆటపాటలతో సంబురాలు జరుపుకొని అర్ధరాత్రి 12 గంటలకు కేకులు కట్‌చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు పేల్చి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు . సోమవారం తెల్లవారు జామున మహిళలు ఇళ్లముందు ముగ్గులు వేసి కొత్త దుస్తులు ధరించారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్: మండల కేంద్రమైన రాయికోడ్ లో వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, వీరభద్రేశ్వర స్వామి భద్ర కాళీ అమ్మవార్లకు ప్రతేక పూజలు చేశారు.స్థానిక భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కొత్త సంవత్సరంలో మంచి జరుగాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షుడు ఖాలీద్ పాటిల్, స్థానిక ఏఎస్ఐ బస్వరాజ్, మండల భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షుడు,కార్యాదర్శి విఠల్,లక్ష్మయ్య పాల్గొన్నారు. స్థానిక మెథడిస్ట్ చర్చిలో పాస్టర్ రెవ, ఎస్ డేవిడ్ ఆధ్వర్యంలోఉదయం నుంచి సాయంత్రం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చర్చిలో రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

బాబూమోహన్‌ను కలిసిని టీఆర్ఎస్ శ్రేణులు

పుల్కల్: నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే బాబూమోహన్‌కు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో టీఆర్ఎస్ మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు మౌలానా, జాగృతి మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, తాడ్‌దాన్‌పల్లి, చౌటకూర్ గ్రామాల యువకులు ఉన్నారు.

పుల్కల్ మండలంలో..

నూతన సంవత్సరాన్ని పుల్కల్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు. యువకులు విందు వినోదాలతో కాలక్షేపం చేశారు.

వట్‌పల్లిలో..

వట్‌పల్లి: నూతన సంవత్సరవేడుకలను సోమవారం వట్‌పల్లి మండలవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాజకీయపార్టీలు, యువజన సంఘాలు, విద్యా సంస్థలతోపాటు వ్యాపార, వాణిజ్య సంస్థల్లో కేక్ కట్‌చేసి ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని వేడుకలను నిర్వహించుకున్నారు. మహిళలు ఉదయం పూట ఇండ్లముందు ముగ్గులు వేసి రంగులతో వాటిని అందంగా అలంకరించారు. మండల కేంద్రం వట్‌పల్లిలో టీఆర్ఎస్, తెలంగాణ జాగృతి, పలు విద్యార్థి విభాగాల నాయకులు పాల్గొని కేక్ కట్‌చేసి విద్యార్థులు, నాయకులకు పంచిపెట్టి కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించారు.

మంత్రి, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా టీఆర్ఎస్వీ నాయకుడు ఉద్ది నాగరాజు, పలువురు నేతలు మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్ రావు, స్థానిక ఎమ్మెల్యే బాబుమోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు నాగరాజు పేర్కొన్నారు. అదే విధంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యే బాబూమోహన్ స్వగృహంలో ఆయన్ను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిమాని ఆయన చెప్పారు.అక్కడే కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించి ఎమ్మెలేకు తినిపించారు.

మునిపల్లిలో..

మునిపల్లి: మునిపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలను అక్కడి ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మునిపల్లి మండలంలోని గ్రామాల్లో 2017కు వీడ్కోలు చెబుతూ 2018 సంవత్సరానికి ఘనస్వాగతం పలుకుతూ అర్ధరాత్రి కేక్‌లు కట్‌చేసి మిఠాయిలను పంచుతూ నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయారు. మునిపల్లి ఎస్ఐ కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మండల పరిధిలోని కంకోల్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు,యువత విభాగం మండల అధ్యక్షులు అల్లం నవాజ్‌రెడ్డి, నరేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



పుల్కల్: ఎమ్మెల్యే బాబూమోహన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పుల్కల్ మండల టీఆర్ఎస్ శ్రేణులు



రాయికోడ్: రాయికోడ్‌లోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి










అందోల్: ఎమ్మెల్యే బాబూమోహన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు, పుల్కల్: శుభాకాంక్షలు తెలుపుతున్న పుల్కల్ మండల టీఆర్ఎస్ శ్రేణులు, మునిపల్లి : బుధేరాలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకుంటున్న యువకులు

ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు



ఇండ్ల ముందు వేసిన ముగ్గులు

టేక్మాల్: టేక్మాల్‌లో కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకొన్నారు. అర్ధరాత్రి కేక్ కట్ చేసి ఉత్సాహంతో కేరింతల మధ్య శుభాకాంక్షలు చెబుకున్నారు. సోమవారం ఇండ్ల ముందు ముగ్గులు వేసి రంగులు అద్ది కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

మునిపల్లి: మండల పరిధిలోని బుసారెడ్డిపల్లికి అనుబంధ గ్రామమైన మల్లారెడ్డిపేటలో సోమవారం నూతన ముదిరాజ్ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బంటు మొగులయ్య, ఉపాధ్యక్షుడిగా బంటు నగేశ్, ప్రధాన కార్యదర్శి ప్యాట రాములు, కోశాధికారి పుట్ల దుర్గేశ్, సలహాదారుడిగా ప్యాట మొగులయ్య, సభ్యులుగా పీచారాగడి అశోక్, ఈర్లపల్లి రాజులతో పాటు మరికొంత మందిని ముదిరాజ్ నూతన కమిటీలో ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ అధ్యక్షుడు బంటు మొగులయ్య మాట్లాడుతు ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మల్లారెడ్డిపేట గ్రామస్తులు, నూతనంగా ఎన్నుకున్న సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మల్లారెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

పశువులకు గాలికుంటు టీకాలు తప్పని సరి

హత్నూర: పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని హత్నూర మండల పశు వైద్యాధికారి సంతోశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన హత్నూరలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సోకే గాలికుంటు వ్యాధిని అరికట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఉచితంగా టీకా మందులను సరఫరా చేస్తూ గ్రామాల్లో పశువులకు వెస్తున్నామని వివరించారు. అంతేకాకుండా గాలికుంటు వ్యాధిపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పుశువులకు టీకాలు వేస్తున్న అధికారులు

గురుకుల విద్యార్థులకు ఐఐటీ కోచింగ్

- 8, 9,10 విద్యార్థులకు సమిష్టి తరగతులు
- ప్రతి ఆదివారం పరీక్షలు
- సివిల్ సర్వీసెస్ శిక్షణకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థి
- ప్రతి ఆదివారం నర్సాపూర్ గురుకులంలో తరగతులు
- గురుకులానికి క్రికెట్ అకాడమీ మంజూరు
- త్వరలోనే శంకుస్థాపన

జిన్నారం: జిన్నారం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు మరో మంచి అవకాశం లభించింది. చదువుతున్న తరగతులతో పాటే పాఠశాలలో ఐఐటీ కోచింగ్ ప్రారంభమైంది. ఇంటర్ నుంచి ప్రారంభమయ్యే ఐఐటీ, నీట్ కోచింగ్ 8వ తరగతి నుంచే ప్రారంభించడపట్ల జిన్నారం గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, మన్ననూరు, హైదరాబాద్‌లోని గురుకుల పాఠశాలల్లో మాత్రమే ఐఐటీ కోచింగ్ ఉండగా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జిన్నారం గురుకుల ఎంపికవడంతో ఈ పాఠశాలలో 2016 ఆగస్టు 21 నుంచి ఐఐటీ ఫౌండేషన్ ద్వారా కోచింగ్ ప్రారంభించారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు ఐఐటీ కోసం ప్రతి రోజు ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. కాన్సెప్ట్ డెవలప్‌మెంట్ గురించి వివరిస్తున్నారు. ప్రతి శుక్రవారం గురకుల కార్యదర్శి, ప్రిన్సిపాల్‌తో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ఐఐటీ కోచింగ్‌పై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం మూడు తరగతులకు కలిపి 70 మంది విద్యార్థులకు ఐఐటీలో కోచింగ్ ఇస్తున్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ఐఐటీ కోచింగ్ ఇవ్వడం వలన పెద్దవాళ్లు అయ్యేవరకు మంచి స్థితికి వస్తారని ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ తెలిపారు.

సివిల్ సర్వీసెస్ శిక్షణకు 9వ తరగతి విద్యార్థి...

సివిల్ సర్వీస్ శిక్షణకు గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎంపికయ్యాడు. ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో సివిల్ సర్వీస్ శిక్షణ కోసం గురుకుల విద్యార్థులకు గత నవంబర్ నెలలో పరీక్ష నిర్వహించగా జిన్నారం గురుకుల పాఠశాల నుంచి ఒక్క విద్యార్థి ఎంపికయ్యాడు. ప్రతి ఆదివారం నర్సాపూర్‌లోని గురుకుల పాఠశాలకు వెళ్లి సివిల్ సర్వీసెస్ శిక్షణ తరగతులకు హాజరై వస్తున్నాడు. హైదరాబాద్ ఐఏఎస్ అకాడమీ నుంచి పలువురు ఫ్యాకల్టీ వచ్చి తరగతులు తీసుకుంటున్నారు.

జిన్నారం గురుకులానికి క్రికెట్ అకాడమీ...

జిన్నారం గిరిజన గురుకుల పాఠశాలకు క్రికెట్ అకాడమీ మంజూరైంది. ఇది హెచ్‌సీఏ(హైదరాబాద్ క్రికెట్ అకాడమీ) కింద పనిచేయనున్నది. రాష్ట్రంలో 22 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసి ఒక్కో గురుకుల పాఠశాలలో ఒక్కొక్క అకాడమీని ఏర్పాటు చేసి 22 కోర్సులను విద్యార్థులకు అందిస్తున్నారు. అందులో భాగంగా జిన్నారం గురుకులంలో కూడా ఓ అకాడమీ ఏర్పాటుకు అవకాశం ఇవ్వడంతో ప్రిన్సిపాల్ విద్యార్థుల మక్కువ మేరకు క్రికెట్ అకాడమీపై ఆసక్తి చూపారు. ఫైన్ ఆర్ట్స్, ఫిల్మ్ మేకింగ్, ఆర్ట్స్, మ్యూజిక్, లా కోర్సు, ట్రెక్కింగ్, మార్షల్ ఆర్ట్స్ ఇలా 22 గురుకులాలలో 22 కోర్సులను ప్రారంభించారు. జిన్నారం గురుకులంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు స్థలం కూడా కేటాయించారు. హెచ్‌సీఏ నుంచి అధికారులు వచ్చి క్రికెట్ అకాడమీ నిర్మాణానికి శంకుస్థాపన చేయాల్సి ఉందని ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గచ్చిబౌలి స్టేడియంలో గురుకుల పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ చాటిన విద్యార్థులకు జిన్నారం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసే క్రికెట్ అకాడమీలో శిక్షణ ఇస్తారు.

రెజ్లింగ్‌లో శిక్షణ...

జనవరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల విద్యార్థులకు కలిపి జనవరిలో రాష్ట్ర స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలలో అన్ని రకాల క్రీడలు నిర్వహించనున్నారు. జనవరిలో జరుగనున్న ఈ క్రీడల కోసం జిన్నారం గురుకుల పాఠశాలలో ప్రస్తుతం 25 మంది విద్యార్థులు రెజ్లింగ్(కుస్తీ)లో శిక్షణ పొందుతున్నారు. ఈ రెజ్లింగ్ శిక్షణలో 6 మంది జిన్నారం గురుకుల విద్యార్థులు ఉండగా మిగతా వారు వివిధ ప్రాంతాలలో ఉన్న గురుకుల పాఠశాలల నుంచి వచ్చారు.



జిన్నారం గురుకుల పాఠశాల

డ్రంకన్ డ్రైవ్‌లో 97 కేసులు నమోదు

ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని డిసెంబర్ 31వ తేదీన నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జిల్లాలో 97 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో 50 కేసులు, పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో 47 కేసులు నమోదయినట్లు తెలిపారు. సంగారెడ్డి డివిజన్ పరిధిలోని జోగిపేట పోలీసు స్టేషన్ పరిధిలో 05 కేసులు, సంగారెడ్డి టౌన్ 05, సంగారెడ్డి రూరల్ 02, సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ పరిధిలో 25, కొండాపూర్‌లో 07, సదాశివపేటలో 06 కేసులను నమోదు చేశామన్నారు. పటాన్‌చెరు సబ్ డివిజన్ పరిధిలో పటాన్‌చెరు 10 కేసులు, బీడీఎల్-బానూర్ పరిధిలో 10, పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో 20, జిన్నారంలో 07 కేసులను నమోదు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

దేశానికే ఆదర్శంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు

ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి


డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నారాయణఖేడ్ మండలం నిజాంపేట గ్రామంలో 80 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. నిరుపేదల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ సంపన్నుల మాదిరిగా నిరుపేదలు సకల సౌకర్యాలు గల సొంతిల్లు కలిగి ఉండాలనే ఆకాంక్షతోనే ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. నియోజకవర్గంలో 1400 ఇండ్ల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ మోహన్, పీఆర్ ఏఈ మొగులయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.ఏ.బాసిత్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, నాయకులు జగదీశ్‌చారి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో కంది కొనుగోలు కేంద్రం..


ముంగిలో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం

న్యాల్‌కల్ : మండలంలో తొలిసారిగా కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ముంగిలో నాబార్డు పథకం కింద రూ.1.50 కోట్లతో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించింది. దీనిలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పా టు చేసేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోసం సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఉన్నతాధికారులు అదేశాలు వచ్చిన వెంటనే కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. మండలంలోని రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు జహీరాబాద్, బీదర్, వట్‌పల్లి, రాయికోడ్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారులకు తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగానే తొలిసారిగా కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులు సైతం కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో 4032 ఎకరాల్లో రైతులు కంది పంటను సాగు చేశారు. అయితే రైతులు సైతం కంది రాసులు చేసే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలోనే ముంగి గోదాములో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని సంబంధిత శాఖ అధికారులు అన్నారు. ఏది ఏమైనప్పటికీ మండలంలో కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback... vijetha.nt@gmail.com



విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x})$ = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = N = Σf_i

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 - 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 = -3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$=> \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	**0-10**	**10-20**	**20 - 30**	**30 - 40**	**40-50**
Num— stu-	**5**	**8**	**15**	**16**	**6**


Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. $= \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$



INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	**30-40**	**40-50**	**50-60**	**60-70**	**70-80**	**80-90**	**90-100**
Num-of stu-	**3**	**7**	**12**	**15**	**8**	**3**	**2**

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2 \left[\frac{\Sigma f i d i^2}{N} - \left(\frac{\Sigma f i d i}{N}\right)^2\right]$ =

$= 10^2 \left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100 \left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100 \left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100 \left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100 \left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	**4**	**8**	**11**	**17**	**20**	**24**	**32**
fi	**3**	**5**	**9**	**5**	**4**	**3**	**1**

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+ 32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-companies	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్–2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్–1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్–2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్–3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్–1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్–3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్–4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్–సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – బి12	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – బి2	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్–1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్–3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్–1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్–1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంధి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్–2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్–4)


1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్–1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్–1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్–1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్–1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్–5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్–3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్–1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్–1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్–1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్–5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్–1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్–5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్–2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్–1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్–5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్–3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్–1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్–6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్–2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్–1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్–1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్–1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్–2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్–1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్–2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్–1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్–1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్–2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్–1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్–1)

సంగారెడ్డి
ntnews.com ntsangareddy.com

మత్తు వదిలిస్తున్నారు..

- తాగి నడపాలంటే జంకుతున్న మందుబాబులు
- డ్రంక్ అండ్ డ్రైవ్ నిఘా బృందం
- జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవంటున్న పోలీసులు



సదాశివపేట పోలీస్ స్టేషన్

సదాశివపేట టౌన్ : నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంత వాతవరణంలో జరుపుకునేలా పేట పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ఏర్పాటు చేశారు. పరిశీలనలో 6మంది పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేశారు. వేడుకలు విషాధం కాకుండా ప్రతి ఒక్క రూ సంతోషంగా జరుపుకోవాలని సూచిస్తున్నారు. శాంతిభద్రత విషయంలో పోలీసులు చురుకుగా ఉంటూ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. మద్యం తాగి వాహనాలు నడపాలంటే మందుబాబులు జంకుతున్నారు. మద్యం సేవించి వాహనం నడపండం వల్ల తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వారిలో చాల మంది మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి సారించి రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేపడుతూ వాహన చోదకులను పరిశీలిస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న వారికి కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెడుతున్నారు. దీంతో కోర్టులో న్యాయమూర్తులు మద్యం తాగిన వాహనదారులకు జరిమానాలతో పాటు జైలు శిక్షలను విధిస్తున్నారు. పోలీస్ శాఖ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రమాదాలు తగ్గుతున్నాయి. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా మైనర్లే ఉన్నారు. మద్యం మత్తులో యువత ధైర్యాన్ని కొలమానంగా తీసుకుని రోడ్డుపై అధిక స్పీడ్‌తో వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు పోలీస్ అధికారులు పలు అవగాహన ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు.


బ్రీత్ ఎనలైజర్

జిల్లా వ్యాప్తంగా రోడ్లపై తాగి నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరిక్షిస్తూ మందు బాబులను కట్టడి చేస్తున్నారు. మద్యం మత్తులో మందు బాబులు ఊగిసలాడుతూ ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. నిత్యం కూలి పని చేసుని సంపాదించుకున్న డబ్బులన్నీ మద్యానికి తగలేస్తూ రోజూ ఏదో చోట ప్రమాదాల భారీన పడుతున్నారు. పీకల వరకు తాగి రోడ్ల మీదనే పడిపోతున్న సంఘటనలు రోజు కనిపిస్తున్నాయి. మరికొంత మంది పట్టపగలే మందుకు బానిసై వాహనాలు నడుపుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహన చోదకులపై పోలీసులు బెల్టు తీస్తున్నారు.

పట్టణంలో విస్తృత తనిఖీలు..

డ్రంక్ అండ్ డ్రైవ్ పుణ్యమని చాలామంది బడా బాబులు తాగి వాహనం నడపాలంటే బయపడుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై చేస్తున్న కేసులతో చాలామంది మందు తాగి నడపాలంటే జంకుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 31 రాత్రిన పట్టణంలో పాటు బైపాస్ రోడ్డులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిని పరిశీలించి వారి వాహనాలను పోలీసు అదుపులోకి తీసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో సీఐ సురేందర్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండేలా బాధితులకు న్యాయం చేకూరేలా చూస్తున్నారు.

జరిమానాలతో పాటు కౌన్సెలింగ్...

గతంలో పోల్చుకుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. పోలీసు అధికారులు చేపడుతున్న కౌన్సెలింగ్‌ల వల్ల ప్రచార కార్యక్రమాల వల్ల ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్నారు. కేసులు నమోదుతోనే సరిపెట్టకుండా మానసిక వైద్య నిపుణులతో మరుసటి రోజు పట్టబడ్డ వారి తల్లిదండ్రుల ఎదుట కౌన్సెలింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మద్యం తాగడం వల్ల మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలు, వారి కుటుంబాల పరిస్థితులను తెలియపరుస్తున్నారు.

పట్టుబడితే జైలుకే..

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మద్యం తాగిన వ్యక్తి నుంచి బ్రీత్ స్ట్రోను ద్వార గాలి ఊదిస్తారు. బ్రీత్ ఎనలైజర్‌లో 35శాతం నమోదైతే 1000రూపాయలు, అంతకు మించి దాటితే 3వేల వరకు జరిమానా విధించి వాహనాలు అదుపులోకి తీసుకుని కోర్టుకు పంపుతారు. జరిమానా పత్రాలు జారీ అయిన వాహనాదారులు కోర్టులో జరిమాన కట్టి వాహనాలు తీసుకెళ్లాల్సి వస్తుంది. ఒక వేళ జరిమాన కట్టకపోతే రెండు నుంచి మూడు రోజుల వరకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని సూచిస్తున్నారు. సదాశివపేట పట్టణ పోలీసు యంత్రాంగం డంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా బృందం పని చేస్తుంది. 2016-17 జరిగిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఇప్పటి వరకు 65మందిపై కేసులు విధించి న్యాయస్థానంలో ప్రవేశ పెట్టారు. మద్యం సేవించి ప్రమాదాలకు గురికాకుండా జాతీయ రహదారి, దాబాలు, హోటళ్లలో అక్కడక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

మద్యం తాగి నడిపితే జైలు శిక్ష తప్పదు
– సురేందర్‌రెడ్డి సీఐ



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుపడ్డ వారికి జరిమానలతో పాటు జైలు శిక్ష తప్పదు. రాత్రి వేళల్లో ప్రత్యేక పోలీస్‌ను నియమించి మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై నిఘా పెట్టాం. ఆటో, కార్లు, లారి, ద్విచక్ర వాహనాలతో నడిపే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా బృందం పని చేస్తుంది. మద్యం మత్తు లో వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పరిశీలనలను పటిష్టంగా అమలు చేస్తాం.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

సంగారెడ్డి టౌన్ : ఈ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఫ్రీ సిమ్ ఆఫర్‌తో బీఎస్ఎన్ఎల్ మొబైల్ మెగామేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పి.సీతారామరాజు తెలిపారు. ఈ మెగామేళాలో బీఎస్ఎన్ఎల్ నూతనంగా ప్రవేశపెట్టిన మొబైల్ ప్లాన్-186 (28రోజుల పాటు అన్‌లిమిటెడ్ ఎస్‌టీడీ/లోకల్ కాల్స్, అన్‌లిమిటెడ్ డాటా, 1000ఎస్ఎంఎస్‌లు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్లాన్ కాలపరిమితి 180 రోజుల పాటు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఈ మేళా సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలోని అన్ని ముఖ్య కేంద్రాలు, మండల, బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అవే కాకుండా ఎవరైనా ఇతర నెట్ వర్క్ నుంచి బీఎస్ఎన్ఎల్‌కు మారాలంటే ఎంఎన్‌పీ ద్వారా బీఎస్ఎన్ఎల్‌కు మారవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీరశైవ లింగాయత్‌ల అభివృద్ధికి కృషి

సంగారెడ్డి టౌన్ : వీరశైవలింగాయత్‌ల అభివృద్ధికి కృషి చేస్తానని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా గౌరవ అధ్యక్షుడు అడిగె జగదీశ్వర్ అన్నారు. సోమవారం పోతిరెడ్డిపల్లిలోని జనప్రియ హోటల్‌లో వీరశైవ లింగాయత్ సమాజం సమావేశాన్ని నిర్వహించి జగదీశ్వర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవ సమాజం ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పానుగంటి సిద్ధేశ్వర్, రాష్ట్ర నాయకులు బస్వరాజ్, రాజేశ్వర్, అన్మిశెట్టి జయప్రకాశ్, కల్లపల్లి శివరాజ్ పాటిల్, పట్లోళ్ల చంద్రశేఖర్, పన్యాల ప్రభాకర్, నాయికోటి రామప్ప తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివపేట : సీనియర్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2018సంవత్సరం కొత్త క్యాలెండర్, డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నరన్నారు. ఉపాధ్యాయులే భావితరాలకు బాటలు వేసి సమాజాన్ని ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్, ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, రహమాన్, లక్ష్మణ్, గోపాల్‌రావు, ఎంకే పాషాఅలీ, రమణ, ప్రకాశ్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

రిటైర్ట్ పోలీసు అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి టౌన్ : రిటైర్డు పోలీసు ఉద్యోగుల అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు ఎస్పీ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎంఏ. జబ్బార్, ఉపాధ్యక్షుడు టి.భగవాన్‌దాస్, సీహెచ్. వీరయ్య, గౌసుద్దీన్, మానిక్‌రావు, గోపాల్, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

పత్తి నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న బి.నర్సింహారెడ్డి

సంగారెడ్డి టౌన్ : పత్తి పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నర్సింహారెడ్డి కోరారు. సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట, వరి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలో నుంచి చెరుకు ట్రాక్టర్లు, లారీలకు రాకుండా నిషేధం విధించినందు వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పట్టణానికి రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. జోన్ పరిధిలోని చెరుకు రైతులకు రెగ్యూలర్‌గా ఫర్మిట్‌లు ఇవ్వాలని, ప్లాంటేషన్ పెరుగుదలకు రైతులకు తగు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ నెల 19వ తేదీన భారతీయ కిసాన్ సంఘ్ కేంద్ర సంఘటన కార్యదర్శి సంగారెడ్డికి వస్తున్నందున రైతులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పి.నర్సింహా రెడ్డి, కె.మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్, యాదగిరి రెడ్డి, పి.సదాశివరెడ్డి, పి.వీరప్ప, వీ.ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సంగారెడ్డి మున్సిపాలిటీ : 2017సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకల సంబురాలను కుల మతాలకు అతీతంగా చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సరం కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. యువకులు ఆట పాటలతో నృత్యాలు చేస్తూ కేరింతలతో రాత్రంతా ఎంజాయ్ చేశారు. పట్టణ శివారులోని వైకుంఠపురంలో కొత్త సంవత్సరం సందర్భంగా భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తరించారు. అలాగే బైపాస్ రోడ్డు సాయిబాబా దేవాలయంలోని బాబాను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

క్యాంపు కార్యాలయంలో వేడుకలు


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

సదాశివపేట: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2017సంవత్సరంలో జరిగిన విషయాలను గుర్తు చేసుకున్నారు. 2018జనవరి నుంచి డిసెంబరు 31వరకు ప్రజలందరూ సోదరభావంతో సుఖసంతోషాలతో కలిసి ఉండాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతా గోపాల్, ఆత్మ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్ హుసేన్, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చిన్న, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముబీన్, నాయకులు మల్లేశం, వీరేశం, సుభాష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

సంగారెడ్డి, కంది మండలాల టీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నూతన సంవత్సర శుభాంక్షలు తెలిపారు. సంగారెడ్డి, కంది మండలాల పార్టీ అధ్యక్షుడు అశోక్, ప్రభాకర్‌లు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల యువత అధ్యక్షుడు మోహన్ నాయక్ తదితరులు ఉన్నారు. అలగే పేట పట్టణం, మండలంలోని ప్రజలు ఒకరికోకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని సంబురాలు జరుపుకున్నారు.

నారాయణఖేడ్

ntnews.com ntsangareddy.com

ఊరూరా కొత్త ఏడాది సంబురాలు

సాయిబాబా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ యాదగిరిరాజ్

నారాయణఖేడ్ టౌన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణం లోని సాయిబాబా మందిరంలో డీఎస్పీ యాదగిరిరాజు సాయి బాబా క్యాలెండర్‌ను ఆదివారం రాత్రి ఆవి ష్కరించారు. అంతకు ముందు సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబా ద్‌కు చెందిన కళాబృందంచే భరత నాట్యం, అన్నమయ్య కీర్తనలు, భక్తి పాటలు పాడారు. కళాబృందానికి చెందిన సుధాకర్‌రెడ్డి భరత నాట్యం నిర్వహించారు. రాత్రి 12గంటలకు సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. పురోహితులు మోహన్‌జోష్ని భక్తులకు హితబోధ చేశారు. అనంతరం నూతన సంవత్సరం సాయిబాబా క్యాలెండర్‌లను నారాయణఖేడ్ డీఎస్పీ యాదగిరి రాజు, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు నర్సింహులు, వీరయ్య, చిస్తిరాములు, హన్మండ్లు, యేసురెడ్డి, కృష్ణ, విజయ్‌కుమార్, సిద్ధారెడ్డి, సంగీత విభావరి బృందం మహాలక్ష్మి, సుధాకర్‌రెడ్డి, భరత్ సత్యం, ప్రమోద్, శివప్రియ, తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో లయన్స్‌క్లబ్ ముందుంటుంది



విద్యార్థులకు నోట్‌బుక్‌లు అందజేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్ టౌన్: సమాజసేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముం దుంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ కార్యదర్శి రవికుమార్ అన్నారు. సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యం లో నారాయణఖేడ్ బాల సదనంలోని విద్యార్థు లకు నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా యణఖేడ్ ప్రాంతంలో గత 11 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ విద్య, వైద్యం, కంటి పరీక్షలు, ఆపరేషన్లు, పర్యావరణంపై కార్యక్రమాలతోపాటు వివిధ సామాజిక సేవలు చేస్తూ లయన్స్‌క్లబ్ ముందుకు సాగుతున్నారు. సమాజం కోసం పాటుపడే ప్రతి ఒక్కరితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నిరుపేదలకు, నిరు పేద విద్యార్థులకు సేవలు చేయడమే లయన్స్‌క్లబ్ ధ్యేయమని, ఇందుకు కోసం ఎల్ల ప్పుడూ తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు చంద్రశేఖర్, రాజ్‌కుమార్, కిశోర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్: ఆంగ్ల నూతన సంవత్సరాది సంబురాలను ఊరూరా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాత సంవత్సరానికి ఆనందోత్సవాలతో వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కేకుల కోత లతో యువకుల కేరింతలతో కొత్త ఏడాది సంబురాల సందడి నెలకున్నది. సోమవారం రోజు చాలా మంది ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే విధంగా క్రైస్తవులు చర్చిల్లో ప్రార్థనలు, భజనలు చేశారు.

సిర్గాపూర్ చర్చిలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే...

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఓ చర్చిలో నారా యణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఫాస్టర్ సామెల్ ఎమ్మెల్యేకు, నాయకులకు ప్రార్థనలు చేయించారు. తెలంగాణ సర్కారు నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమాభి వృద్ధికి కృషి చేసి, ఎన్నో సంక్షేమ ఫలాలు అందించి సుపరిపాలన సాగించాలని ఫాస్టర్ ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ అందరికి దేవుడి దీవెనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సర్కారు హయాంలోనే సంక్షేమాభివృద్ధి కొనసాగు తుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ ఫలాలు అందించి పేదలకు అండగా నిలు స్తున్నారని ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మనీష్‌పా టిల్, ఎంపీటీసీలు సంజీవ్‌రావు, రాజ్‌కుమార్‌పాటిల్, వార్డు సభ్యుడు బాలయ్య, యాదవరావు, సందీప్‌సేట్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో.. నూతన సంవత్సర వేడుకలు



ఖేడ్ టౌన్: మాట్లాడుతున్న ఎస్‌ఐ నరేందర్

నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే...

కల్హేర్: స్థానిక గిరిజనులతో కలిసి ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి 2018 నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖః సంతోషాలతో జీవించాలని ఆకాక్షించారు. అనంతరం భోగ్ బండార్‌లో పాల్గొన్నారు.

నారాయణఖేడ్ మండలంలో...

నారాయణఖేడ్ టౌన్: 2018 సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో ఉండాలని స్థానిక ఎస్‌ఐ నరేందర్ ఆకాంక్షిం చారు. సోమవారం నారాయణఖేడ్ జంట గ్రామ మైన మంగల్‌పేట్‌లోని సేవాలాల్ చౌక్ సమీపం లోని చర్చిలో ఎస్‌ఐ నరేందర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రజలు అన్నిరంగాల్లో రాణించి జీవితంలో పైకి ఎదుగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, నర్సింహులు, సంగమే శ్వర్, అశోక్, ఫాస్టర్ బాబురావులు పాల్గొన్నారు.



కల్హేర్‌లో వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టిలో...

కంగ్టి: మండలకేంద్రమైన కంగ్టితో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు జాగరణ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలి కారు. భీంరా గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా వేడుకలు ఉత్సా హంగా జరుపుకున్నారు.

మనూరులో...

మనూరు: మనూరు, నాగల్‌గిద్ద మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో యువకులు పలు కూడళ్లలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుంటూ వేడుకలు జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



సిర్గాపూర్ చర్చిలో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమానికే నిరంతరం కృషి

- కల్హేర్‌లో బీటీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన
- మనూరు, సిర్గాపూర్‌లో ఎంఆర్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

కల్హేర్: సీఎంకేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నారాయణఖేడ్ నియోజవర్గ ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా నా వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సోమవారం అన్నారు. మండలంలోని బీబీపేట పంచాయతీ పరిధి జమ్లాతండాకు ఎస్టీ ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన రూ.40లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. ఖానాపూర్(కే) బీబీపేటకు వెళ్లే రహదారి తండాకు వెళ్లే లింకు రోడ్డు 600 మీటర్ల పొడవు మంజూరుకాగా, దీంట్లో 300 మీటర్ల సీసీరోడ్డు, 300 మీటర్ల బీటీరోడ్డు నిర్మించను న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ తండాలను అభివృద్ధి పరిచేందుకు జనాభా ప్రాతిపదికన ప్రకా రం తండాలకు ప్రత్యేక పంచాయతీ హోదా కల్పించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని సమస్యలను తెలుసుకుని ఒక్కొక్కటికి దశలవారీగా పరి ష్కరిస్తున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రి హరీశ్‌రావు అండదండలతో నియోజవర్గంలో అభి వృద్ధి పరుగులు పెడుతున్నదని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ భానుబాయి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రభుత్వ న్యాయవాది దేవీ సింగ్ రాథోడ్, పార్టీ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు అంజయ్యసాగర్, బాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగరాజులున్నారు.



కల్హేర్: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాయకులు

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు...

మనూరు: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగల్‌గిద్ద మండల కేంద్రంలో ఎంఆర్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గొర్రెల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిపా లనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకుం టుందన్నారు. గొర్రెల పంపిణీ, కళ్యాణలక్ష్మి, పింఛన్లు ఏ ఒక్క అధికారులకు కూడా లంచానికి తావులేకుండా లబ్ధి దారులకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వా నిదే న్నారు. వృత్తిగత మరుగుదొడ్లి నిర్మించుకుని స్వచ్ఛ తెలం గాణగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గొర్రెల పంపిణీ ద్వారా గొల్ల కుర్మలకు స్థానికంగా ఉపాధి లభి స్తుందన్నారు. ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసి ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగణపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్‌రావు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవిందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాసిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మనూరు: నాగల్‌గిద్దలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

ఎంఆర్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన...

సిర్గాపూర్: మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో ఎంఆర్సీ నూతన భవన నిర్మాణానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రభుత్వ భూమిలో కేటాయించిన స్థలంలో రూ.31లక్షల నిధులతో ఎమ్మార్సీ సొంత భవనం నిర్మించ తలపెట్టారు. ఈనేపథ్యంలోకే ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డితో పాటు సర్పంచ్, ఎంపీటీసీలు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, ఏఈ అంజిరెడ్డి, సర్పంచ్ మనీశ్ పాటిల్, ఎంపీటీసీలు సంజీవ్‌రావు, రాజ్‌కుమార్, కృష్ణమూర్తిలున్నారు.

ఎస్టీ గురుకుల విద్యార్థినిల ర్యాలీ



నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న బాలికలు

సిర్గాపూర్: మండలకేంద్రమైన సిర్గాపూర్ గిరిజన బాలికల గురు కుల పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమవారం ర్యాలీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్థానిక పాఠశాలలో ప్రతి నిత్యం ఒక్కో కార్యక్రమం ద్వారా సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాల కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కొవ్వొత్తి ర్యాలీని చేశారు. ప్రజలకు ఉపయోగపడే మంచి నినా దాలు చేస్తూ ప్లకార్డులు చేతపట్టుకుని బాలికలు నినాదాలతో హోరె త్తించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, టీచర్ జమీల్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు

మనూరు: మండలపరిధిలోని ఎల్లోయి పాఠశాల విద్యార్థులను సోమవారం విహార యాత్రకు తీసుకెళ్లినట్టు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సంజీవ్‌రెడ్డి అన్నారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు విహా రయాత్ర తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చదువుల్లో మరింత ఉత్తమ ఫలితాలు సాధించే ఆస్కారం ఉందన్నారు. బాసర, సారంగాపూర్ తదితర ప్రాంతా లకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విఠల్‌రావు, ఉపాధ్యాయులు, మారుతి పాల్గొన్నారు.


రామచంద్రాపురం శివాలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు


గణేశ్‌గడ్డలోని గణేశ్ ఆలయంలో భక్తుల కోలాహలం


పటాన్‌చెరులోని మహంకాళి ఆలయంలో...


సంగారెడ్డి సాయిబాబా దేవాలయంలో..








సంగారెడ్డి పట్టణంలోని రాక్ చర్చిలో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


ముత్తంగిలోని డివైన్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు




వట్‌పల్లి: మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


నారాయణఖేడ్ నమస్తే తెలంగాణ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి తినిపిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


వట్‌పల్లి: ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు

కొంగొత్త ఆశలతో...

సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి:

కాలగర్భంలో కలిసిపోయిన 2017కు జిల్లా ప్రజలు వీడ్కోలు పలికారు. ఇదే సమయంలో కొంగొత్త వెలుగులతో వచ్చిన 2018 ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా వ్యాప్తంగా 31 వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే యువత రోడ్లపై వచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సోమవారం దైవ దర్శణాల కోసం భక్తులు ఆలయాల వద్ద క్యూ కట్టారు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు ఏ గుడివద్ద చూసినా పెద్దసంఖ్యలో పార్క్ చేసిన వాహనాలు, క్యూ కట్టిన భక్తులే కనిపించారు. కేకులు, మిఠాయిలు, మద్యం దుకాణాల వద్ద కూడా క్యూలే కనిపించాయి. రెండు రోజులు ఫుల్‌గిరాకీ అయిందని నిర్వాహకులు చెప్పారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో నిత్యం జనంతో కిటకిటలాడే పటాన్‌చెరు, రామచంద్రాపురం, సంగారెడ్డి పట్టణాల్లో రోడ్లు బోసిపోయి కనిపించాయి. సంగారెడ్డి పట్టణం శ్రీవైకుంఠపురంలోని వేంకటేశ్వరాలయం, ఝరాసంగంలోని కేతికీ సంగమేశ్వరాలయం, గణేశ్‌గడ్డ వద్ద వినాయక దేవాలయాల వద్ద భక్తులు పెద్దఎత్తున క్యూ కట్టారు. పటాన్‌చెరులోని మహంకాళి అమ్మవారి ఆలయం, రామచంద్రాపురంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలు మొత్తం కిటకిటలాడాయి. చర్చిల్లో కూడా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముత్తంగిలోకి డివైన్ చర్చి, సంగారెడ్డిలోని సీఎస్‌ఐ రాక్ చర్చిల వద్దకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ ఏడాది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు దేవుడికి పూజలు చేశారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా మిఠాయిలు, బేకరీ దుకాణాలు కిటకిటలాడాయి. అన్ని దుకాణాలు కేకులు కొనుగోలు చేసేవారికి ఆఫర్లు ప్రకటించాయి. కేకు తీసుకుంటే కూల్‌డ్రింక్స్ ఉచితంగా ఇవ్వడంతో దుకాణాల వద్ద పోటీలు పడి కేకులు కొనుగోలు చేయడం కనిపించింది. మిఠాయిలు కూడా పెద్దఎత్తున కొనుగోలు చేశారు. ఒకరికికొకరు స్వీట్లు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతీయువకులు కేకులు కట్ చేశారు. ప్రజాప్రతినిధులు కూడా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. 31 వేడుకలను కూడా ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. 2018 స్వాగతం పలుకుతూ వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.


ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న యువతి


యువతుల సెల్ఫీ...


అమ్మకానికి సిద్ధంగా ఉన్న కేకులు


రాక్ చర్చిలో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


సంగారెడ్డి పట్టణంలో బోసిపోయిన రోడ్లు


రామచంద్రాపురం శివాలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు




సంగారెడ్డి పట్టణంలోని రాక్ చర్చిలో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


ముత్తంగిలోని డివైన్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు


వట్‌పల్లి: మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


గణేశ్‌గడ్డలోని గణేశ్ ఆలయంలో భక్తుల కోలాహలం




పటాన్‌చెరులోని మహంకాళి ఆలయంలో...


సంగారెడ్డి సాయిబాబా దేవాలయంలో..






నారాయణఖేడ్ నమస్తే తెలంగాణ: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి తినిపిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


వట్‌పల్లి: ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు

కొంగొత్త ఆశలతో...


ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న యువతి


యువతుల సెల్ఫీ...


అమ్మకానికి సిద్ధంగా ఉన్న కేకులు

సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి:

కాలగర్భంలో కలిసిపోయిన 2017కు జిల్లా ప్రజలు వీడ్కోలు పలికారు. ఇదే సమయంలో కొంగొత్త వెలుగులతో వచ్చిన 2018 ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా వ్యాప్తంగా 31 వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే యువత రోడ్లపై వచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సోమవారం దైవ దర్శణాల కోసం భక్తులు ఆలయాల వద్ద క్యూ కట్టారు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు ఏ గుడివద్ద చూసినా పెద్దసంఖ్యలో పార్క్ చేసిన వాహనాలు, క్యూ కట్టిన భక్తులే కనిపించారు. కేకులు, మిఠాయిలు, మద్యం దుకాణాల వద్ద కూడా క్యూలే కనిపించాయి. రెండు రోజులు ఫుల్‌గిరాకీ అయిందని నిర్వాహకులు చెప్పారు. ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో నిత్యం జనంతో కిటకిటలాడే పటాన్‌చెరు, రామచంద్రాపురం, సంగారెడ్డి పట్టణాల్లో రోడ్లు బోసిపోయి కనిపించాయి. సంగారెడ్డి పట్టణం శ్రీవైకుంఠపురంలోని వేంకటేశ్వరాలయం, ఝురాసంగంలోని కేతికీ సంగమేశ్వరాలయం, గణేశ్‌గడ్డ వద్ద వినాయక దేవాలయాల వద్ద భక్తులు పెద్దఎత్తున క్యూ కట్టారు. పటాన్‌చెరులోని మహంకాళి అమ్మవారి ఆలయం, రామచంద్రాపురంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయాలు మొత్తం కిటకిటలాడాయి. చర్చీల్లో కూడా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముత్తంగిలోకి డివైన్ చర్చి, సంగారెడ్డిలోని సీఎస్ఐ రాక్ చర్చిల వద్దకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ ఏడాది ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు దేవుడికి పూజలు చేశారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లావ్యాప్తంగా మిఠాయిలు, బేకరీ దుకాణాలు కిటకిటలాడాయి. అన్ని దుకాణాలు కేకులు కొనుగోలు చేసేవారికి ఆఫర్లు ప్రకటించాయి. కేకు తీసుకుంటే కూల్‌డ్రింక్స్ ఉచితంగా ఇవ్వడంతో దుకాణాల వద్ద పోటీలు పడి కేకులు కొనుగోలు చేయడం కనిపించింది. మిఠాయిలు కూడా పెద్దఎత్తున కొనుగోలు చేశారు. ఒకరికికొకరు స్వీట్లు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతీయువకులు కేకులు కట్ చేశారు. ప్రజాప్రతినిధులు కూడా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. 31 వేడుకలను కూడా ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. 2018 స్వాగతం పలుకుతూ వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.


రాక్ చర్చిలో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


సంగారెడ్డి పట్టణంలో బోసిపోయిన రోడ్లు

పటాన్‌చెరు

ntnews.com ntsangareddy.com

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


పటాన్‌చెరు : ముత్తంగిలో న్యూ ఇయర్ వేడకల్లో టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు మేరాజ్‌ఖాన్ తదితరులు


పటాన్‌చెరు టౌన్ : ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛాన్ని అందజేస్తున్న డీఎస్పీ సీతారం తదితరులు

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : కోటి ఆశలతో కొత్తే డాదికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. సోమవారం ఉదయం నుంచే ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పటాన్‌చెరు, జిన్నారం, ఆర్సీపురం, గుమ్మడిదల, అమీన్‌పూర్ మండలాల్లో నూతన ఏడాదికి సంబురంగా స్వాగతించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరికి కొత్త ఏడాది శుభాలను పంచాలని వారు ఆకాంక్షించారు.

కేక్ కట్ చేసిన టీఆర్‌ఎస్‌వీ నాయకులు...

టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు మేరాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి న్యూ ఇయర్‌ను ఆహ్వానించారు. ఈ ఏడాది అందరికి మంచి పంచాలని మేరాజ్‌ఖాన్ అకాంక్షిస్తూ, అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు మెట్టుకుమార్‌యాదవ్, ఎంపీపీ శ్రీశైలంయాదవ్, జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్, ఎడ్ల రమేశ్, నర్సింహాగౌడ్, అర్జున్‌ముదిరాజ్, అబేద్, రామకృష్ణముదిరాజ్, రవి, ఆమేర్, మహబూబ్, ఆనంద్, జాకెర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన డీఎస్పీ

పటాన్‌చెరుటౌన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు సబ్‌డివిజన్ పోలీసు అధికారి సీతారాం, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సబ్‌డివిజన్ పోలీసు అధికారులతో కలిసి విచ్చేసిన డీఎస్పీ సీతారం, ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ప్రభాకర్, రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్యామల వెంకటేశ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయుడు, ఎస్‌ఐ గౌరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో...

అమీన్‌పూర్: మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలను అందరూ ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే ఎక్కడ చూసినా 31 డిసెంబర్ కోలాహలం కనిపించింది. కేక్‌లు కట్ చేసి న్యూ ఇయర్ సంబురాలను చేసుకున్నారు.

రంగవల్లులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు...

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మండల పరిధిలో మహిళలు తమ తమ ఇళ్ల ముందు ఆకర్షణీయమైన రంగవల్లులను రక రకాల రంగులతో తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర శుభాకాంక్షలను రంగవల్లుల ద్వారా తెలియజేశారు.

కేరింతల మధ్య నూతన సంవత్సర వేడుకలు...

గుమ్మడిదల/జిన్నారం: నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి జిన్నారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి యువతి యువకులు కేక్‌లె కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఒకరికోకరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిన్నారం, గుమ్మడిదల మండల కేంద్రాల్లో యువకులు, చిన్న, పెద్ద అందరూ కొత్త ఏడాది సంబురాలు చేసుకున్నారు.


రామచంద్రాపురం: సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్వీ నాయకుడు చెన్నారెడ్డి


అమీన్‌పూర్‌లో నూతన సంవత్సర వేడుకలు..


రామచంద్రాపురం: సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్వీ నాయకుడు విక్రమ్


జిన్నారం: ఊట్లలో కేక్‌ను కట్ చేసి సంబురాలు చేసుకుంటున్న గ్రామస్తులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు


గుమ్మడిదల : ఆలయంలో కుంకుమార్చనలు చేస్తున్న భక్తులు

గుమ్మడిదల : నూతన సంవత్సరం సందర్భంగా వీరభద్రస్వామి, కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాలు భక్తులు కిటకిటలాడారు. సోమవారం మండల కేంద్రంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి, బొంతపల్లిలోని వీరభద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు బారులు తీరి దైవదర్శనాలు చేసుకున్నారు. ఈవో నాగేందర్, చైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డిలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించారు. భద్రకాళీ అమ్మవారి సన్నిధిలో భక్తులు కుంకుమార్చనలు చేశారు. వీరభద్రస్వామి వారికి అభిషేకాలు, పూజలు చేశారు.


గుమ్మడిదల :వీరభద్రస్వామిని దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

అమీన్‌పూర్‌లో..

అమీన్‌పూర్: మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ఎక్కడ చూసినా సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కాగా జనవరి 1వ తేదీ సోమవారం రావడంతో బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయం మరింత కిటకిటలాడింది. ఆలయానికి తెల్లవారు జామునుంచే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.


అమీన్‌పూర్ : బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

జిన్నారం/సంగారెడ్డి టౌన్ : పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారని ఆ సంఘం సభ్యులు తెలిపారు. సోమవారం మండల పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు అమరకుల లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు పట్నం సంజీవయ్యల ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను డిప్యూటీ స్పీకర్ ఆవిష్కరించారు. వీరితో పాటు టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు దేవేందర్‌రెడ్డి ఉన్నారని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. వీరితో పాటు పన్నీరు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, ము రళీధర్, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, హైదర్, హుస్సేన్, గోపాల్ తదితరులు ఉన్నారన్నారు.

పాలమూరు క్యాలెండర్లను ఆవిష్కరణ...

మండలంలోని ఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడలో కొన్ని ఏళ్లుగా వివిధ పరిశ్రమలో పని చేస్తున్న పాలమూరు జిల్లావాసులు నూతన క్యాలెండర్‌ను సర్పంచ్ రోజారాణితో ఆవిష్కరించారు. ఇందులో ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చంద్రారెడ్డిలు సంయుక్తంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించి పాలమూరు జిల్లావాసులను వారు అభినందించారు.


పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

పటాన్‌చెరును నెంబర్‌వన్ చేస్తా

- గణేశ్ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- కొత్త ఏడాది క్యాలెండర్ ఆవిష్కరణ

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : రుద్రారం గణేశ్ దేవస్థానంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేశ్ దేవస్థానంలో కొత్త ఏడాదిని పురస్కరించుకుని దేవస్థానం కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను దేవస్థానం పాలకవర్గం ఘనస్వాగ తం పలికింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక క్యాలెండర్‌ను కమిటీ సభ్యులతో కలసి విడుదల చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గాన్ని తెలంగాణలోనే నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తానన్నారు. రుద్రారం గణేశ్ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తాన ని హామీనిచ్చారు. పాలక మండలి సమస్యలు తెలిపితే వాటికి నిధులు సమకూరుస్తానని చెప్పారు.

అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే...

గణేశ్ దేవస్థానం ఆవరణలో అయ్యప్పస్వాములు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేదపండితులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీశైలంయాదవ్, గణేశ్ దేవాలయ కమిటీ చైర్మన్ రమేశ్, ఎంపీటీసీలు రామిరెడ్డి, శశికళ, అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు :రుద్రారం గణేశ్ దేవస్థానంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ఆల్ ఇండియా కృష్ణ అండ్ మహేశ్ ప్రజాసేవ క్యాలెండర్‌ను ఆవిష్కరణ

గుమ్మడిదల : ఆల్ ఇండియా కృష్ణ అండ్ మహేశ్ ప్రజాసేవ క్యాలెండర్‌ను ప్రముఖ సూపర్ స్టార్ నటుడు కృష్ణ ఆయన సతీమణి విజయనిర్మల ఆవిష్కరించారని ప్రిన్స్ యూత్ అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. సోమవారం మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన ప్రిన్స్ యూత్ అధ్యక్షుడు సుధాకర్ సూపర్ స్టార్ కృష్ణ స్వగృహంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించామని తెలిపారు.


ప్రజాసేవ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సూపర్ స్టార్ కృష్ణ విజయనిర్మలు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల—సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్
మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

మూడేండ్ల చిన్నారిపై లైంగికదాడి

పటాన్‌చెరుటౌన్: మార్కెట్‌లో కాయగూరల కోసం వెళ్లిన మూడేండ్ల చిన్నారిపై లైంగిక దాడి జరిగిన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రామచంద్రాపురం పట్టణం శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన ఓ చిన్నారి (3) ఆదివారం తన తల్లితో కలిసి పట్టణంలో జరిగే సంతకు వెళ్లింది. ఈ క్రమంలో తన కూతురు కనిపించకపోవటంతో కంగారు పడిన బాలిక తల్లి వెంటనే ఇంటికి చేరుకుని భర్తకు విషయం తెలిపి, అన్నిచోట్లా వెతికారు. ఆచూకీ దొరకక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు నమోదైన గంటకే ఆ పట్టణంలోని బీహెచ్‌ఈఎల్ ఆర్టీసీ డిపోనుంచి కొందరు ఫోన్‌చేసి చిన్న అమ్మాయి ఏడుస్తుండగా శ్రీనివాస్ (45) అనే వ్యక్తి ఎత్తుకొని వెళుతున్నాడని, చూడగా చిన్నారి శరీరం నుంచి రక్తం కారుతుందని, అతడిని పట్టుకున్నట్టు పోలీసులకు తెలిపారు. అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకుని, చిన్నారిని చికిత్స నిమిత్తం నీలోఫర్ దవాఖానకు తరలించారు. నిందితుడు అమీన్‌పూర్ గ్రామం ఇసుక బాయికి చెందిన నేర చరిత్రగల వ్యక్తని, గతంలో వాచ్‌మెన్‌గా చేసి ప్రస్తుతం జులాయిగా తిరుగుతున్నట్లు గుర్తించామన్నారు. నిందితుడు ప్రస్తుతం తమ అదుపులో ఉన్నాడని ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు.

అనాథ పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం తొలిరోజు నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కొద్దిసేపు అనాథ పిల్లల మధ్య గడిపారు. స్థానిక బాలసదనం వసతిగృహాన్ని సందర్శించి పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి వారికి కేక్ తినిపించారు. అదే విధంగా పిల్లలకు నోట్‌బుక్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం వారితో పాటే వారి మధ్య కూర్చుని వారితో కలిసిపోయి ముచ్చటించారు. ప్రతి బాలికను పలకరించి వారి వివరాలు తెలుసుకున్నారు. కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులు లేరని తెలపగా, మరి కొందరు వలస వెళ్లారని, ఆరునెలల పాటు రారని సమాధానమిచ్చారు. దీంతో ఎమ్మెల్యే బదులిస్తూ 'మీకు నేనున్నాను, ఏ లోటు రానివ్వను' అని భరోసా ఇచ్చారు. పిల్లలందరు 5వ తరగతి లోపు వారే ఉన్నారని, వారి తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న వీరిని బాగా చూసుకోండని వసతి గృహం నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా బాలసదనం బాలికలు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ. బాసిత్, ఇన్‌చార్జి సర్పంచ్ ఎంఏ. నజీబ్, ఎంపీటీసీలు మూఢ రామకృష్ణ, సయ్యద్ ముజమ్మిల్, నాయకులు గోపాల్, హన్మయ్య, ఐసీడీఎస్ సీనీయర్ అసిస్టెంట్ శాంతకుమార్, మెట్రిన్ విజయ తదితరులు ఉన్నారు.

ప్రయాణికులు కోరిన చోట బస్సు ఆపండి

బస్టాండ్‌కు పూర్వ వైభవం తెచ్చే దిశగా ఆర్టీసీ అధికారులు బస్సులను బస్టాండ్‌లో మాత్రమే నిలుపుతుండడం, ఇతర ప్రాంతాల్లో ఆపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్థానిక ఆర్టీసీ డీఎం విజయ్‌కుమార్‌తో మాట్లాడుతూ ప్రయాణీకులు కోరిన చోట బస్సులను ఆపాలని ఆదేశించారు. రాజీవ్‌చౌక్, బసవేశ్వరచౌక్‌లతో పాటు ప్రయాణీకులు కోరిన చోట ఆపాలన్నారు. అయితే ప్రయాణికులు ఎక్కడం, దిగడం వరకు మాత్రమే పరిమిత సమయాన్ని పాటించాలన్నారు. ప్రతి బస్సు బస్టాండ్ నుంచే బయలుదేరే విధంగా చూడాలన్నారు.



పిల్లలతో కలిసిపోయి ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే



స్వామివారికి నైవేద్యం తీసుకువస్తున్న ఎమ్మెల్యే

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : నారాయణఖేడ్ శివారులోని షెట్కార్ ఫాంహౌస్‌లో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సౌజన్యంతో అయ్యప్ప గురుస్వామి అశోక్ షెట్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ వైభవోపేతంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేదపండితుల మంత్రోచ్ఛరణలు, అయ్యప్పస్వాముల భక్తి గేయాల మధ్య భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శోభాయమానంగా 18మెట్లను తీర్చిదిద్దగా అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం చేసి ఎమ్మెల్యే మొక్కు తీర్చుకున్నారు. అనంతరం మహాప్రసాద వితరణ చేపట్టారు. ఇదిలా ఉంటే మహాపడిపూజ సందర్భంగా అయ్యప్పస్వాములు ఆలపించిన భక్తి గేయాలు, భజనలు అందరినీ అమితంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాములు పాల్గొనగా, భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. స్వామి వారికి సమర్పించేందుకు ఎమ్మెల్యే నైవేద్యం తీసుకువస్తున్న సన్నివేశం పూజా కార్యక్రమంలో ప్రత్యేకతగా నిలిచింది.

కిక్కిరిసిన మెదక్ చర్చి

మెదక్, నమస్తే తెలంగాణ : మెదక్ చర్చి సోమవారం భక్తులతో కిక్కిరిసింది. నూతన సంవత్సరం తొలి రోజు కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు తరలివచ్చారు. చర్చి ప్రెసిబెటరీ ఇన్‌చార్జి రెవరండ్ రాబిన్‌సన్ భక్తులనుద్దేశించి దైవ సందేశం చేశారు. ప్రార్థనల్లో చర్చి పాస్టర్ దిలీప్, జాషువా కమిటీ సభ్యులు గెలెన్ చిత్తరంజన్, అరుణ్‌దయాల్, ఉదయ్‌కిరణ్, సాలోమాన్, సువన్‌డగ్లస్, శాంతికుమార్, సంశాన్‌సందీప్, గంట సంపత్, జాయ్‌ముర్రే పాల్గొన్నారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఏడుపాయల దుర్గాభవానీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం శుభప్రదంగా గడువాలని అమ్మవారిని మొక్కుకున్నారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసిన వారు సైతం అమ్మవారి ఆలయం ముందు పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన చేశారు. అమ్మవారిని మెదక్ ఆర్డీవో మెంచు నగేశ్ దర్శించుకున్నారు.



మెదక్: చర్చి ఎదుట జన సందోహం



పాపన్నపేట: దుర్గామాతను దర్శించుకుంటున్న ఆర్డీవో




ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



రాజగోపురం వద్ద పోటెత్తిన భక్తులు



పాపన్నపేట: భక్తులతో కిటకిటలాడుతున్న ఏడుపాయల



జహీరాబాద్

ntnews.com ntsangareddy.com

హుస్సేల్లిలో బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ


ఆవిష్కరించిన బసవేశ్వరుడి విగ్రహం


న్యాల్‌కల్: మండలంలోని హుస్సేల్లి గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి విగ్రహాన్ని కూడల సంఘం బసవ ధర్మం పీఠాధిపతి గంగామాతాజీ, ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామ శివారులోని మల్లన్న గుట్టకు చెందిన మల్లయ్యస్వామి మహారాజ్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బసవేశ్వరుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్‌రెడ్డి, పలు ప్రాంతాలకు చెందిన లింగాయత్ సమాజ్ ప్రజాప్రతినిదులు, నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.


భక్తులనుద్దేశించి మాట్లాడున్న మల్లయ్యస్వామి మహారాజ్

మోతీమాత జాతర ప్రారంభం

- **ఏర్పాట్లు పర్యవేక్షించిన ఆర్డీవో అబ్దుల్ హమీద్**
- **మొక్కులు తీర్చుకున్న భక్తులు**
- **ఆకట్టుకున్న మహిళల నృత్యాలు**

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: గిరిజనుల జాతర ఆటపాటలతో మొదటి రోజు వైభవంగా ప్రారంభమైంది. గిరిజన తండాల నుంచి మహిళలు నృత్యాలు చేసుకుంటూ మరిగిమ్మ మోతీమాత దేవాలయంకు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఉదయం నుంచి మొగుడంపల్లి మండలంలోని విటునాయక్ తండా పంచాయతీ పరిధిలోని ఉప్పరిపల్లి తండాలో ఉన్న మోతీమాత జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ సభ్యులు ఉదయం ధ్వజారోహణ చేసి జాతర ఉత్సవాలు ప్రారంభించారు. భక్తులు తండాల నుంచి నృత్యాలు చేసుకుంటూ వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దేవాలయం ఎదుట ఉన్న హోమగుండంలో భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.


అమ్మవారికి పూజలు చేస్తున్న పూజారి

జాతర ఉత్సవాలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన గిరిజనులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయ ఆవరణలో ఉన్న పంచవృక్షాలకు భక్తులు ముడుపులు కట్టారు. తమ కోరికలు తీర్చాలని పంచవృక్షంకు ముడుపు కట్టడం ఆనవాయితీ. కొత్తగా వివాహం చేసుకున్న వారు, సంతానం లేని వారు అధికంగా ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.


హోమ గుండంలో నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు...

మోతీమాత జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్ హమీద్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. మంగళవారం జాతర ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి టీ.హరీశ్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ ఎండీ.ఫరీదుద్దీన్, ఎమ్మెల్యే గీతారెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కే.మాణిక్‌రావులు హాజరై అమ్మవారికి పూజలు చేసేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి పర్యవేక్షించారు. జాతర ఉత్సవాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేసేందుకు జహీరాబాద్, పట్టణ, రూరల్ సీఐలు నాగరాజ్, కృష్ణాకిశోర్‌తో పాటు చెరాగ్‌పల్లి ఎస్ఐ చర్ల రాజశేఖర్‌లు శాంతిభద్రతలను పర్యవేక్షణ చేస్తున్నారు. మొగుడంపల్లి, జహీరాబాద్, న్యాల్‌కల్ తహసీల్దార్ రాధాబాయి, గీత, దశరథ్‌సింగ్‌లు పర్యవేక్షణ చేస్తున్నారు.


మోతీమాత వద్దకు నృత్యం చేస్తూ వస్తున్న భక్తులు


మోతీమాత దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు

అంబరాన్నంటిన నూతన ఏడాది సంబురాలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

జహీరాబాద్, నమస్తేతెలంగాణ: జహీరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి వ్యాపారులు నూతన సంవత్సరం కోసం ప్రత్యేకంగా కేక్‌లు తయారు చేసి విక్రయించారు. మద్యం అమ్మకాలు భారీగానే జరగ్గా, సోమవారం తెల్లవారుజాము వరకు ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మహిళలు ఉదయం ఇంటి ఎదుట ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపగా, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరంలో అంతా శుభం జరుగాలని ప్రజలు దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. చర్చిలలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జహీరాబాద్‌లో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎండీ. ఫరీదుద్దీన్ గృహంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కే.మాణిక్‌రావు, ఎమ్మెల్సీ ఎండీ.ఫరీదుద్దీన్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

న్యాల్‌కల్‌లో...

న్యాల్‌కల్: మండలంలోని గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం రాత్రి మండలంలోని గ్రామాల్లో విద్యార్థులు, యు వతీ, యువకులు, మహిళలు తదితరులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్, మిర్జాపూర్(బీ), గంగ్వార్, రేజింతల్, ముంగి తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి ప్రత్యేకంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే యువకులు నృత్యాలు, కేరింతల మధ్య విష్‌యూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్‌ల ద్వారా వివిధ ప్రాంతాలలో ఉన్న బంధువులు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మండలంలోని గ్రామాల్లోని చర్చిలలో క్రైస్తవులు కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం ఉదయం మం డలంలోని గ్రామాల్లో యువతులు, మహిళలు ఇంటి ఎదుట నూతన శుభాకాంక్షలను తెలుపుతూ రంగుల ముగ్గులు వేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక, ముంగి ఆదిలక్ష్మి, రాఘవాపూర్‌లోని పంచవటి క్షేత్రం, మల్గిలోని నవనాథ్ సిద్ధలింగేశ్వర ఆలయాల్లో భక్తుల దర్శనాలతో కిక్కిరిసిపోయాయి. ఆయా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


జహీరాబాద్: ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్‌కు కేక్ తినిపిస్తున్న మాణిక్‌రావు

ఉల్లాసంగా..ఉత్సాహంగా ....

కోహీర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆంగ్ల సంవత్సరాది 2018ప్రారంభ వేడుకలను సోమవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో యువతీయువకులు కేకులు కట్ చేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇండ్ల ఎదుట ముగ్గుల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. కోహీర్, దిగ్వాల్ గురుకుల పాఠశాల విద్యార్థినులు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బడంపేట రాచన్నస్వామి దేవాలయం, కవేలి మహాలింగా సంగమేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు అనితానర్సింహులు, విద్యార్థినులు, భక్తులు పాల్గొన్నారు.


న్యాల్‌కల్: సిద్ధివినాయక ఆలయం వద్ద నిలబడిన భక్తులు


కోహీర్‌లో ముగ్గులు వేస్తున్న బాలికలు

కలెక్టర్‌కు వీఆర్వోల శుభాకాంక్షలు

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: వీఆర్‌వోల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ మండలం వీఆర్‌వోల సంఘం అధ్యక్షులు సంజీవ్‌రావు, వీఆర్‌వోల సంఘం నాయకులు చంద్రప్పతో పాటు పలువురు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సంఘం నాయకులు

శబరిమలకు బయల్దేరిన భక్తులు

కోహీర్: కేరళలో కొలువుదీరిన అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు అయ్యప్ప మాలాధారులు పయనమయ్యారు. సోమవారం మండలంలోని దిగ్వాల్ గ్రామ ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో అయ్యప్పస్వామికి పడిపూజను నిర్వహించి ప్రత్యేక వాహనాల్లో వారు బయలుదేరారు. ఈ సందర్భంగా పలు రకాల పూలతో అందంగా అలంకరించిన మండపంలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామియే శరణం... అయ్యప్ప శరణం... అంటూ.. భజనకీర్తనలు ఆలపించారు. భక్తులు చేపట్టిన భజనకీర్తనలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం పద్మెనిమిది మెట్లకు పూజలు నిర్వహించి మహామంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో పలు ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.


బయల్దేరుతున్న అయ్యప్పస్వామి మాలాధారులు

నేడు రజక సంఘం కార్యవర్గ సమావేశం

న్యాల్‌కల్: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో మంగళవారం రజక సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని మండల తాత్కాలిక అధ్యక్షుడు రమేశ్ సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని రజక సంఘం నాయకులు, సభ్యులు, కులస్తులు విధిగా హాజరుకావాలని సూచించారు.

బాగా చదివి.. గొప్పవాళ్లు కావాలి

- శిశుగృహ చిన్నారులతో కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్
- కేక్ కట్ చేసి చిన్నారులతో కలెక్టర్ నూతన ఏడాది వేడుకలు

సంగారెడ్డి చౌరస్తా: నూతన ఏడాదిలో మంచి ఆరోగ్యం కలిగి ఉండి బాగా చదువుకోవాలని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ ఆకాంక్షించారు. నూతన ఏడాది వేడుకలను సోమవారం స్థానిక బాలసదన్‌లోని చిన్నారుల మధ్య కలెక్టర్ నిర్వహించారు. శిశు గృహలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు కేక్ తినిపించిన కలెక్టర్ వారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులందరూ బాగా చదువుకుని జీవితంలో గొప్పవాళ్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వారి సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. అనంతరం తహసీల్దార్ల సహకారంతో బాలసదన్‌కు గ్రీసర్‌తో పాటు చలికాలంలో చిన్నారులకు ఉపయోగపడే హీటర్లను అందజేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారి మోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి కృష్ణారెడ్డి, తహసీల్దార్లు, విజయ్‌కుమార్, గిరి, మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్, శ్రీశైలం, డీసీపీవో రత్నం పాల్గొన్నారు.



బాలసదన్‌కు ఉపకరణాలను అందజేస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్, ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్‌కు నూతన ఏడాది శుభాకాంక్షలు

ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు నూతన ఏడాది శుభాంక్షలు తెలిపేందుకు సోమవారం ఆయన సంఘాల నాయకులు క్యూ కట్టారు. తహసీలార్ల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా టీఎన్‌జీవో సంఘం నాయకులు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తూ నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు జావేద్ అలీ, సుశీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్, తహసీల్దార్ల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం, శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవోలు

యాసంగి సాగుకు సింగూర్ నీరు

నేడు నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే బాబూమోహన్



సింగూర్ ప్రాజెక్టు (ఫైల్)

అందోల్, నమస్తే తెలంగాణ : యాసంగికి సింగూర్ నీటిని తప్పకుండా వదులుతామని.. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని స్పష్టం చేసిన ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా ముందడుగు వేస్తున్నది. ప్రాజెక్టులో 15 టీఎంసీల నీరు ఉండటంతో యాసంగి సీజన్‌కు నీరు అందుతుందో లేదోనన్న ఆందోళనలో ఉన్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించి, నీటిని వదిలేందుకు సిద్ధమైంది. యాసంగి సీజన్‌లో పంటల సాగుకు అవసరమైన నీటిని స్థానిక ఎమ్మెల్యే బాబూమోహన్ చేతుల మీదుగా మంగళవారం వదిలేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. సింగూర్ నీటిని సాగుకు అందించాలని ఎన్నో ఏళ్లుగా అందోలు, పుల్కల్ మండలాల రైతుల ఆశలను పెట్టుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ కలను సాకారం చేసింది. సింగూర్ నీటితో కాలువల ద్వారా అందోలు, పుల్కల్ మండలాల్లోని 92 చెరువులను నింపడంతో, ఆయా చెరువుల కిందనున్న సుమారుగా 10 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రాగా, ఎన్నో ఏళ్లుగా బీడుగా ఉన్న భూములన్నీ సాగులోకి వచ్చాయి. గతేడాది యాసంగిలో అందోలు, పుల్కల్ మండలాల్లో కలుపుకుని 40 వేల ఎకరాలకు అవసరమైన నీటిని అందించారు. ఈ సారి కూడా సాగుకు అవసరమైన నీటిని అందించేందుకు ప్రాజెక్టు నుంచి 2 టీఎంసీల నీటిని వదిలేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇటీవల సింగూర్ ప్రాజెక్టులోని నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 14 టీఎంసీల నీటిని తరలించగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నేడు 2 టీఎంసీల నీటిని సాగుకు వదిలేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సింగూర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తక్కువగా ఉన్నప్పటికీ యాసంగి సాగుకు నీటిని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సింగూర్‌లో నయా జోష్



నూతన సంవత్సరం వేడుకల్లో యువకుల నృత్యాలు

- సందడి చేసిన పర్యాటకులు
- మందు,విందులతో కాలక్షేపం
- సౌండ్‌లు ఏర్పాటు చేసి యువత కేరింతలు
- గుడారాలు,వాహనాలతో జాతరను తలపించిన సింగూర్ డ్యామ్

పుల్కల్: నూతన సంవత్సరం సందర్భంగా సింగూర్ ప్రాజెక్టు వద్ద పర్యాటకులు సందడి చేశారు. డ్యామ్‌కు ఉదయాన్నే చేరుకున్న పర్యాటకులు విందు వినోదాలతో కాలక్షేపం చేశారు. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, జోగిపేట, జంటనగరాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చిన పర్యాటకులు టెంట్లు వేసుకుని విందు వినోదాలతో ఉత్సాహంగా గడిపారు. యువత డీజేలు పెట్టుకుని తీన్మార్ డ్యాన్స్‌లతో ఆనందంగా గడిపారు .ప్రాజెక్టు వద్ద ఎక్కడ చూసినా గుడారులు, టెంట్లు దర్శనమిచ్చాయి. ప్రాజెక్టు వద్ద పోలీసుల పహారా లేకపోవడంతో పర్యాటకులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది. మరి కొందరు బోట్‌పై షికారు చేశారు.

జాతరను తలపించి సింగూర్ డ్యామ్ ప్రాంతం

నూతన సంవత్సరం తొలిరోజు గడపటానికి పర్యాటకులు సింగూర్ ప్రాజెక్టునుకు ఉదయం ఎనిమిది గంటల వరకే చేరుకున్నారు. సంగారెడ్డి,జోగిపేట, జహీరాబాద్, పటాన్‌చెరు, సదాశివపేట, హైదరాబాద్ నుంచి టూరిస్టు బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన పర్యాటకులు డ్యామ్ పరిసర ప్రాంతాల్లో గుడారాలు, టెంట్లు వేసుకున్నారు. పర్యాటకులు స్వయంగా వంటకాలను తయారు చేసుకుని విందువినోదాలతో గడిపారు. పోలీసులు ఎలాంటి ఆంక్షలు విధించకపోవడంతో పర్యాటకులు మందు, విందులతో కాలక్షేపం చేశారు. నూతన సంవత్సర సంబురాల కోసం ప్రాజెక్టు వద్ద ఇరవైకి పైగా బెల్టు షాపులు వెలిశాయి. ప్రతి హోటల్‌లో చాయ్‌తో పాటు మద్యం అమ్మకాలు జరిపారు. సందట్లో సడేమియా లాగా కొందరు కర్ణాటక మద్యం కూడా అమ్ముతున్నారని మద్యం ప్రియులు తెలిపారు. యువత డీజేలు ఏర్పాటు చేసి డ్యాన్స్‌లు చేశారు.

బెల్ట్ షాపులతో బేజారు


ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో చాయ్ దుకాణాల్లోనే మద్యం అమ్ముతున్నారు. దీంతో కుటుంబ సమేతంగా వచ్చిన వారికి ఇబ్బంది కలిగింది.ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఖాళీ మద్యం సీసాలు, ఖాళీ గ్లాసులు దర్శనమిచ్చాయి. పార్కులో పారిశుద్ధ్యం లోపించింది. ఇక్కడ యువకులకు ఎలాంటి ఇబ్బంది లేకున్నా కుటుంబాలతో వచ్చే వారికి ఇబ్బంది కలుగుతుంది. మహిళలు హోటల్‌లో ఓ పక్క చాయి తాగుతుండగా,మరోవైపు యువకులు మద్యం తాగుతున్నారు. దీంతో కుటుంబ సమేతంగా వచ్చే వారికి ఇబ్బంది కలిగింది.



–మజీద్,
పర్యాటకుడు



విందు వినోదాలతో కాలక్షేపం చేస్తున్న యువత,



పర్యాటకుల ఈత సరదా,



సెల్ఫీ దిగుతున్న కుటుంబం,



యువకుల కేరింతలు